నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
బుధవారం | అక్టోబర్ 25, 2023 | www.navatelangana.com

ప్రశాంతంగా నిమజ్జనం



- ముగిసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-మద్నూర్

దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు మంగళవారంతో ముగిసాయి. తొమ్మిది రోజులుగా వివిధ పూజలందుకున్న దుర్గామాత ప్రతిమలను మంగళవారం నిమజ్జనం చేశారు. డప్పుల దరవుల మధ్య, డీజే పాటలతో నిమజ్జన శోభాయాత్ర నిర్వహించారు. పలు మండపాల నిర్వహకులు వాహనాలను ప్రత్యేకంగా అలంకరించడంతో విద్యుత్‌దీప కాంతులతో మిరు మిట్లు గొలిపాయి. మద్నూర్ మండలంలో ప్రతి సంవత్సరం లాగా టీచర్స్ కాలనీలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన జరిపి నవరాత్రుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి రోజున ఊరేగింపు కార్యక్రమం శాంతియుతంగా ఉత్సాహంగా చేపట్టి ఊరేగించారు.

ఎనిమిది మందిపై కేసు నమోదు

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని రాంపల్లి కొనతాండాకు చెందిన ఎనిమిది మంది గిరిజనులపై మంగళవారం కేసు నమోదు చేసినట్టు నాగిరెడ్డిపేట ఎఫ్ ఆర్ వో వాసు తెలిపారు. రాంపల్లి కొనతాండకు చెందిన గిరిజనులు గత వారం రోజులుగా కంపార్ట్మెంట్ నెంబర్ 688, 689లో అక్రమంగా అటవిలోని చెట్లను నరికి వేశారని, అడవులు నరకవద్దని పరుసార్లు గిరిజనులకు సూచించినా, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పోలీసులు అటవీశాఖ అధికారులతో కౌన్సిలింగ్ చేపట్టినా చెట్లను నరికివేసినట్టు తెలిపారు. బతుకమ్మ దసరా పండుగలను దృష్టిలో ఉంచుకొని గిరిజనులు గత నాలుగు రోజులు అడవిలోని చెట్లు నరుకుతూ అడవి ధ్వంసం చేస్తారని అటవీ చట్ట ప్రకారం అడవిని ధ్వంసం చేసినందుకు, ఆక్రమణకు పాల్పడుతున్నందుకు వారిపై అటవీ హక్కు చట్ట ప్రకారం ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. ఆయన వెంట సెక్షన్ ఆఫీసర్ సలీం, బీట్ ఆఫీసర్ భూపతి అటవీశాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కేసీఆర్‌పై పోటీగా 100 నామినేషన్‌లు వేస్తాం

- మాస్టర్‌ప్లాన్ ముంపు బాధిత రైతుల ప్రకటన

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)



కేసీఆర్‌పై పోటీగా కామారెడ్డి నుంచి 100 నామినేషన్లు వేస్తామని మాస్టర్ ప్లాన్ బాధిత రైతు ఐక్య కార్యాచరణ కమిటీ రైతులు ప్రకటించారు. మంగళవారం కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని లింగాపూర్ గ్రామంలో రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు పలు అంశాలపై చర్చించారు. ఆయా గ్రామాల రైతులు నుంచి సలహాలు సూచనలు సేకరించారు. అనంతరం మీడియాతో రైతులు మాట్లాడుతూ తమ భూములు కాపాడుకునేందుకు ఎంతకైనా వెళ్తామని తెగేసి చెప్పారు.

వివరాలు మెయిన్‌లో..

దళిత యువకుడిపై అమానుషం

- సోయా దొంగిలించాడనే ఆరోపణతో నగ్నంగా ఊరేగింపు
- బాధితుడి ఫిర్యాదు మేరకు నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు, రిమాండ్

నవతెలంగాణ-బోధన్



సోయా దొంగలించాడనే ఆరోపణతో దళిత యువకుడి దుస్తులు విప్పించి నగ్నంగా గ్రామాల్లో ఊరేగించారు. ఈ అమానుష ఘటన నిజామాబాద్ జిల్లా సాలూర మండలం హున్సాలో చోటుచేసుకుంది. నిందితుల తీరుపై దళితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న ఏసీపీ కిరణ్‌కుమార్, బోధన్ రూరల్ సీఐ శ్రీనివాస్‌రాజ్ గ్రామంలో పర్యటించి వివరాలు ఆరా తీశారు. వివరాల్లోకి వెళ్తే.. హున్సా గ్రామానికి చెందిన దళిత యువకుడు(25) అదే గ్రామానికి చెందిన వ్యక్తులకు సంబంధించిన 25 కిలోల సోయాను దొంగిలించాడని ఆరోపిస్తూ పల్లె నారాయణ, పల్లె హనుమాండ్లు, పల్లె సిద్ధయ్య, బాధితుడి సమీప బంధువు సాలెరావు సాయిలు దాడి చేశారు. దుస్తులు విప్పించి గ్రామంలో నగ్నంగా ఊరేగించి దారుణంగా అవమానించారు. ఏసీపీ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. దళితుడిని నగ్నంగా ఊరేగించడంపై విచారణ చేపట్టామని, ఘటనలో ముగ్గురు బీసీకులాలకు చెందిన వారు కాగా మరొకరు బాధిత కుటుంబానికి చెందిన సమీప బంధువని తెలిపారు.

దళితసంఘాల మండిపాటు

ఈ ఘటనపై దళిత సంఘాల నాయకులు, గ్రామంలోని దళిత నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాధితుడు తప్పు చేస్తే శిక్షించడానికి చట్టాలు ఉన్నాయని, కానీ ఇలా చట్టాన్ని చేతిలో తీసుకుని దౌర్జన్యంగా దళిత యువకుడిని నగ్నంగా ఊరేగించడం లాంటి అమానుష ఘటనలు చోటుచేసుకోవడం దారుణమని మండిపడుతున్నారు. తనను నగ్నంగా ఊరేగించిన ఘటనపై బాధితుడు బోధన్ రూరల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్ట ప్రకారం కేసు నమోదు చేసినట్టు రూరల్ సీఐ తెలిపారు. నలుగురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు.

టౌన్‌లో పోలీసు కవాతు



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-బోధన్‌టౌన్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బోధన్ పట్టణంలో మంగళవారం పోలీసులు కవాతు నిర్వహించారు. పట్టణంలోని అచన్ పల్లి నుంచి ప్రారంభమైన కవాతు శక్కర్ నగర్ చౌరస్తా, కొత్తబస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, పాతబస్టాండ్, రెంజల్ బేస్ తదితర ప్రాంతాలలో కొనసాగింది. ఈ సందర్భంగా ఏసీపీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజల్లో ఒక విశ్వాసాన్ని తీసుకురావడం కోసం ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. పోలింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రజలకు ఒక భరోసా కల్పించేందుకు తమ యంత్రాంగ అహర్నిశలు కషి చేస్తుందని తెలిపారు. ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు లోనవకుండా పోలింగ్ లో పాల్గొనాలని, శాంతి యుత వాతావరణంలో ఎన్నికలు పూర్తీ చేసేందుకు సహకరించాలని ఆయన ప్రజలను సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ, రురల్ సీఐ లు ప్రేమ్ కుమార్, శ్రీనివాస్ ప్రసాద్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది తో పాటు ప్రత్యేక పోలీసు బలగాలు ఉన్నాయి.

30న సీఎం సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-జుక్కల్



మాట్లాడుతున్న నాయకులు

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 30వ తేదీన జుక్కల్‌లో నిర్వహించిన సీఎం కేసీఆర్ సభకు పెద్దఎత్తున పార్టీ శ్రేణులు హాజరై విజయ వంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. మంగళవారం సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు నీలు పటేల్ మాట్లాడుతూ జుక్కల్ చౌరస్తా నేషనల్ హైవే పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో ఇప్పడికే సభావేదిక, హెలిప్యాడ్, సభాస్థలి, నలువైపుల పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. సభకు శ్రేణులు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విండో చైర్మేన్ శివానంద్, జుక్కల్ సర్పంచ్ బొంపెలి రాములు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాదారావ్ దేశాయి, మాజీ మార్కెట్ చైర్మన్ సాయాగౌడ్, మాజీ ఎంపిపి బస్వంత్ రావ్, నాయకులు రమేష్, రాజు, గజానన్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పోటీతో బెదిరేది లేదు

- తప్పుడు ప్రచారాలొద్దు.. ప్రజాక్షేత్రంలో కలపడదాం : మాజీ మంత్రి షబ్బీర్‌అలీ

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)



'ఇద్దరం ప్రజాక్షేతంలో కలపడదాం. నీ నిజాయితీని నీవు నిరూపించుకో నా నిజాయితీని నేను నిరూపించుకుంటాను ప్రజలే నిర్ణయిస్తారనీ' మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. 'గత కొద్ది రోజులుగా ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో నాకు సంబంధించిన అనేక వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. నేను ఎల్లారెడ్డి నుండి, నిజామాబాద్ నుండి, జూబ్లీహిల్స్ నుండి పోటీ చేయబోతున్నట్లు ప్రచారం కొనసాగుతుంది. ఇది ఒక పథకం ప్రకారం కేసీఆర్ కను సన్నల్లో బిఆర్ఎస్ వర్గాలు చేస్తున్నటువంటి దుష్ప్రచార'మని తిప్పికొట్టారు. కేసీఆర్ పోటీ చేస్తున్నాడని తెలిసిన మొదటి రోజున తాను వెలకమ్ చెప్పానని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరు ఎక్కడ నుండైనా పోటీ చేయవచ్చు అది మన హక్కు అన్నానని, అది తన మనస్తత్వం అని అన్నారు.

'నాకు కుట్రలు కుతంత్రాలు తెలియవు. ఇంతకాలం నేను నిజాయితీగా రాజకీయాలు చేశాను. ఇక ముందు కూడా అంతే నిజాయితీగా ఉంటాను. నేను కేసీఆర్ ఇంకోసారి స్వాగతం పలు కుతున్నాను అని రా కామారెడ్డికి ఇద్దరం పోటీలో ఉందాం అని ఆహ్వానిస్తున్నానన్నారు. ఇకనుంచైనా బిఆర్ఎస్ వర్గాలు అసత్య ప్రచారాన్ని మానుకో వాలని ఈ సందర్భంగా హితవు పలుకుతున్నానన్నారు.

కష్టపడ్డ వారికి గుర్తింపు

- బీఆర్ఎస్‌లో పలువురు చేరిక సందర్భంగా ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-లింగంపేట్/ఎల్లారెడ్డి/దోమకొండ




కండువాలు కప్పుతున్న కామారెడ్డి ఎమ్మెల్యే గంపగోవర్దన్, ఎల్లారెడ్డిలో జాజాల సురేందర్

లింగంపేట్ మండల సజ్జన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సోమవారం రాత్రి ఎమ్మెల్యే స్వగృహం నల్లమడుగులో బిఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో చేరినట్టు పార్టీ మండల అధ్యక్షులు దివిటీ రమేష్ తెలిపారు. ఎమ్మెల్యే జాజాల సురేందర్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో కష్టపడ్డ వారికి తగిన గుర్తింపునందిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుట్టి పోచయ్య, ఎక్క పల్లి తాండ సర్పంచ్ బన్నీ సక్రు, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి మండలం భిక్కనూర్ గ్రామ ఉప సర్పంచ్, బీఆర్ఎస్ నేత నెల్లి గోపాల్ ల ఆధ్వర్యంలో ఆయా పార్టీలకు చెందిన 50 యువకులు ఎమ్మెల్యే జాజల సురేందర్ సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

దోమకొండ : దోమకొండ మండలం అంబారీపేట్, గోపాల్ పల్లి, ముత్యంపేట్ గ్రామాలకు చెందిన సుమారు 200 మంది కాంగ్రెస్, బిజెపి పార్టీలకు రాజీనామా చేసి ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సమక్షంలో బిఆర్ఎస్ ఎస్ పార్టీలో చేరారు. గంప గోవర్ధన్ వారికి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్టంలో జరిగిన అభివృద్ధి, చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో అందరం కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అండగా నిలిచి భారీ మెజారిటీతో కామారెడ్డి నియోజకవర్గం నుండి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తిర్మల్ గౌ డ్.బిక్కనుర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచాల శేఖర్, పార్టీ మండల అధ్యక్షులు మదుసుదనరావు.మాజీ మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు నర్సారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్, ఎంపిటిసి లు పాల్గొన్నారు.

ఇది సాగునీటి కెనాల్ దుస్థితి

- ఇరిగేషన్ అధికారుల పట్టింపు ఏది..?

నవతెలంగాణ-వర్ని



చెత్తాచెదారం, మురుగుతో నిండిన కాలువ

ఇది మురుగు కాలువ అనుకుంటే పొరపాటు పడినట్లే. ఇది ప్రధాన నిజాంసాగర్ కాలువ నుంచి సాగు నీరు వచ్చే డిస్ట్రిబ్యూటర్ 38 కెనాల్ మండలంలోని అంగడి బజారు పక్క గుండా ఉన్న కెనాల్. నిండా పూర్తిగా మట్టితో నిండిపోయింది. దీనితో సాగు నీరు వదిలితే నీరు వృథంగా పోయే దుస్థితి ఏర్పడిందని ప్రజలు ఇరిగేషన్ అధికారుల తీరు పై అసంతప్తి వ్యక్తం చేస్తున్నారు. గతం నుంచి ఈ కెనాల్ ఇలాగే మట్టి తో నిండి ఉండటంతో కింద ఉన్న ఇండ్లలోకి, సిసి రోడ్ల పై నీరు ఏరులై పారిన సందర్భాలు ఉన్నాయని స్థానికులు తెలుపుతున్నారు. కెనాల్ మురుగు కాలువగా మారిన పట్టించుకొనే వారి లేకపోగా దోమల, ఈగలు పెరుగుతున్నాయని ప్రజలు ఇరిగేషన్ అధికారుల పై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి పట్టించుకోకపోతే నిజాంసాగర్ నీరు వదిలితే ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతారని అధికారులు పట్టించుకోవాలని కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పండుగ పూట విషాదం

నవతెలంగాణ-లింగంపేట్



మృతిచెందిన రవి

రోడ్డు ప్రమాదంలో యువ కుడు మృతిచెందిన ఘటన లింగంపేట్ మండలంలోని మెంగారం శివారులో మంగళ వారం మధ్యాహ్నం కామారెడ్డి- ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. లింగంపేట్ ఎస్సై ప్రభాకర్ వివరాల ప్రకారం.. కామారెడ్డి నుండి ఎల్లారెడ్డి వైపు వెళ్తున్న బస్సు ఎల్లారెడ్డి నుండి కామారెడ్డి వైపు వస్తున్న బైక్ ను ఢీకొట్టగా బైక్ నడుపుతున్న బత్తుల రవి32వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలు జిల్లా పొదిలి మండలానికి చెందిన వ్యక్తి. గత కొంతకాలంగా ఉపాధి నిమిత్తం గాంధారిలో మేస్త్రి పని చేసుకుంటూ జీవన కొనసాగిస్తున్నాడు. గాంధారిలో అద్దెకు ఉంటున్న ఇంటి యజమానికి కి అద్దె ఇవ్వడానికి ఎల్లారెడ్డి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మృతదేహాన్ని పంచారామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

ఘనంగా దసరా వేడుకలు



మద్నూర్‌లో క్రాకర్ షో..



రామారెడ్డిలో అందరూ కలిసి జంబికి వెళ్తున్న గ్రామస్తులు

- వైభవంగా విలేకరులబృంద

నవతెలంగాణ-మద్నూర్

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దసరా వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. రైతులంతా తమ వ్యవసాయ పనిముట్లకు ఆయుధ పూజ చేశారు. ప్రజలంతా వాహనాల పూజ చేసి సాయంత్రం వేళ.. నూతన దుస్తులు ధరించి జంబికి వెళ్లారు. జమ్మి చెట్టుకు పూజలు చేసి బంధు మిత్రులకు జమ్మి ఆకులు ఇచ్చి దసరా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఊర్లల్లో గ్రామస్తులంతా కలిసి ఒక్కచోట కూడి.. డప్పు సప్పుళ్లతో ఆలయాల వద్దకు తరలివెళ్లారు. జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసి జమ్మి ఆకులు తీసుకొని బంగారం అంటూ ఒకరికొకరు ఇచ్చుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

మద్నూర్ మండలంలో విజయదశమి పండుగను మంగళవారం ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. దసరా పండుగ రోజున మహిళలు ప్రత్యేకంగా తవ్వా పూజించే పూజలు గ్రామంలోని రహదారుల గుండా పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో విజయదశమి పండుగ సోమవారం నిర్వహించుకోగా.. మద్నూర్‌లో మహారాష్ట్ర పద్ధతి ప్రకారం.. మంగళవారం నిర్వహించుకున్నారు.

ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో శోభాయాత్ర

విజయదశమిని పురస్కరించుకొని మద్నూర్ మండల కేంద్రంలోని ఆర్య సమాజంలో ఉదయం ప్రత్యేకంగా యజ్ఞం పూజలు నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటలకు ఆర్య సమాజ్ నుండి శోభయాత్ర నిర్వహించి, ఎల్లమ్మ గుట్ట ప్రాంతంలో రావణ దహన కాండ నిర్వహించినటు ఆర్య సమాజ్ ప్రముఖులు రమేష్ తమ్మేవార్ తెలిపారు. అయితే ఈ సందర్భంగా నిర్వహించిన గుర్రపు సవారీలో గతలో దరాస్ లింగురాం పాల్గొనగా, ప్రస్తుతం ఆయన మనవడు గ్రామ సర్పంచ్ దరాస్ సురేష్ గుర్రంపై సవారీ చేసి దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారు.

రామారెడ్డి : మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం విజయానికి సాంకేతంగా దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జెండాలను ఆవిష్కరించారు. శ్రీ కాలభైరవ స్వామి, శ్రీ స్వయంభు బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో పాటు పలు ఆలయాల్లో భక్తుల సందడి అధికంగా కనిపించింది. ఒకరికొకరు దసరా శు భాకాంక్షలు తెలుపుకున్నారు.

పిట్లం : మండలంలోని ఆయా గ్రామాలలో దసరా పండుగ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. చిన్నలు పెద్దలు నూతన వస్త్రాలు ధరించిన అనంతరం సాయంత్రం వేళ జంబికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి జంబి ఆకులను బంగారముగా భావించి కులమతాలకతీతంగా ఒకరినొకరు బంగారం తీసుకొని అలాయి బలాయి సోదరా భావంతో దసరా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

కాగా మండల కేంద్రంలో కిద్మతే హల్క్ ట్రస్ట్ నిర్వాహకులు అబ్దుల్ రషీద్ ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన వాటర్ బాటిల్లు , బిస్కెట్లు , చాక్లెట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై విజయ్ కొండ పాల్గొని జంబికి వెళ్లే గ్రామస్తులకు , చిన్నారులకు వాటర్ బాటిళ , బిస్కెట్లు , చాక్లెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ ఇబ్రహీం, సన్నపుల కృష్ణ , ముస్లిం మత పెద్దలు , తదితరులు పాల్గొన్నారు.

పంచశీల జెండా ఎగుర వేసిన సర్పంచ్

జుక్కల్ : మండలంలోని బిజ్జల్ వాడి గ్రామంలో గ్రామ సర్పంచ్ గౌళే యాదవ్ గ్రామ దళిత యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పంచశీల జెండాను ఎగురవేశారు. దళిత నాయకుడు సోన్‌కాంబ్లే సురేశ్ మాట్లాడుతూ ప్రతి ఎడాదీ దసరా పండుగ రోజున రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జ్ఞాప్తిలో భాగంగా బుద్ద దీక్ష చేపడుతుంటారని తెలిపారు. అందులో భాగంగా దీక్షను ప్రారంబించే వారు దైవ ఆరాదన చేస్తు సన్మార్గంలో నడిచేందుకు దోహదం చేస్తుందని వారు అన్నారు. కార్యక్రమంలో జీపీ పాలకవర్గం సభ్యులు, గ్రామస్తులు గోవింద్ రావ్, దళిత యువకులు తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ : దోమకొండ మండల కేంద్రంలోని స్థానిక బురుజు వద్ద విజయ దశిమీ దసరా పండగ సందర్భంగా సర్పంచ్ అంజలి, ప్రజా ప్రతినిధులు జెండా ఆవిష్కరణ చేసి, జమ్మి చెట్టుకు పూజలు చేసి ఊరేగింపుగా చముండేశ్వారి ఆలయం వద్ద జమ్మి చెట్టుకు ప్రతేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్, ఎంపీపీ శారదా నాగరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శేఖర్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, నాయకులు నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్ : మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం దసరా వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. జంబి ఆకు కోసం అటవీ ప్రాంతానికి వెళ్లారు. అనంతరం పాలపిట్టను చూసేందుకు ఆసక్తి చూపారు. ఎల్లారెడ్డి శాసనసభ్యులు జాజాల సురేందర్ దసరా పండుగ సందర్భంగా లింగంపేట మండలంలోని తన స్వగ్రామమైన నల్లమడుగు గ్రామంలో కుటుంబ సభ్యులతో దసరా వేడుకలు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్ పూజలు

ఎల్లారెడ్డి : దసరా పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ ఉరడి పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సదాశివనగర్ : దసరా పండుగను పురస్కరించుకొని బీసీ ఐక్యవేదిక, ఎస్సీ,ఎస్టీ మైనారిటీ ఆధ్వర్యంలో దసరా పండుగ సంబరాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. దసరా పండగ సందర్భంగా అందరూ నూతన వస్త్రాలు ధరించి గ్రామ శివారులో గల జమ్మిచెట్టు వద్దకు వెళ్లి పూజలు నిర్వహించి, జమ్మి ఆకును సేకరించి ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. బిసి ఐక్య వేదిక ఎస్సీ ఎస్టీ మైనారిటీ ఆధ్వర్యం లో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అక్కడే గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నరకాసుర వధ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు బొంబాయి మల్లయ్య, సభ్యులు బంజా శివకుమార్ దుబ్బాక ఆశన్న కొమ్ము సాయిలు మద్దెల బాగయ్య పాల్గొన్నారు.

తాడ్వాయి : కృష్ణాజివాడి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రావణ దహన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ జంగం భూషణం ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శాంతాబాయి నారాయణరావు, మాజీ గ్రామ సర్పంచ్ పోలీస్ రాజేశ్వరరావు ఎస్సై ఆంజనేయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నిజామాబాద్
2
బుధవారం అక్టోబర్ 25, 2023 www.navatelangana.com

మరోసారి తృటిలో తప్పిన భారీ ప్రాణ నష్టం



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని గంగస్థాన్ ఫేజ్-2లో ఉన్న పొద్దుటూరి ల్యాండ్ మార్క్ అపార్ట్మెంట్‌లో మరోమారు తృటిలో భారీ ప్రాణ నష్టం తప్పింది. మంగళవారం మధ్యాహ్నం అపార్ట్‌మెంట్లో ఉన్న లిఫ్ట్ ఒక్కసారిగా నాలుగవ ఫ్లోర్ నుండి సెల్లార్‌లోకి పడిపోయింది. 4వ ఫ్లోర్‌కు చెందిన ఐదుగురు లిఫ్ట్‌లో పైకి వెళ్లి డోర్ తీస్తుండగా లిఫ్ట్ ఒక్కసారిగా కిందకు జారీ పోయి పడింది. అందులోని వారికి స్వల్ప గాయాలయ్యాయి. ఇలా లిఫ్ట్ పడిపోవడం ఇది మూడోసారి అని అపార్ట్‌మెంట్ ప్రజలు పేర్కొంటున్నారు.

మేడపాటికి కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబం



కృతజ్ఞతలు తెలుపుతున్న బాధిత కుటుంబం

నవతెలంగాణ-బోధన్

బోధన్ నియోజకవర్గం నవీపేట్ మండలానికి చెందిన రామకృష్ణ మలేషియాలో చిక్కుకుని ఇబ్బందిపడుతుండగా సమాచారం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు మేడపాటి ప్రకాశ్ రెడ్డి వెంటనే ఆయనను భారత దేశానికి సురక్షితంగా తీసుకువచ్చేలా సంబంధిత అధికారులతో మాట్లాడారు. దాంతో కొన్ని రోజుల క్రితం బాధితుడు స్వగ్రామానికి తిరిగి వచ్చారు. తనను సురక్షితంగా ఇంటికి చేరేలా కృషి చేసిన మేడపాటి ప్రకాశ్ రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు.

35వ రోజుకు రిలేదీక్ష



రిలేదీఓలో నిరాహారదీక్షలో పాల్గొన్న గ్రామస్తులు

నవతెలంగాణ-బోధన్‌టౌన్

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం 35వ రోజు ఆచన్ పల్లి గ్రామస్తులు సంఘీభావంగా రిలే నిరాహారదీక్ష చేపట్టారు. రిలే నిరాహారదీక్షలో కొడాలి రవికుమార్ , శ్రీరామ్మూర్తి, రావి విజయ్, సుబ్బారావు దాసరి, కోసరాజు హరిబాబు, ముళ్ళపూడి సత్యనారాయణ , గోగినేని అభిలాష్, రాణంపల్లి శ్రీనివాస్ , కరటూరి రామ్ చందర్, ముళ్ళపూడి సుధాకర్ , సుంకర వాసు తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లా రామాలయంలో ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త మంగళవారం ఖిల్లా రామాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మిషన్‌భగీరథ నీటిలో జలగ



నవతెలంగాణ-వర్ని

పేద ప్రజలకు స్వచమైన తాగు నీరు అందించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ నీటిలో జలగలు, పురుగులు వస్తున్నాయి. చందూర్ మండలం ఘనపూర్ గ్రామంలో మంగళవారం మిషన్ భగీరథ నీటిలో ఎర్రని జలగలు ప్రజలు గమనించారు. ఆమ్మో ఈ నీరు తాగితే ప్రాణాలు ఉంటాయా అనే భయందోళనకు గురయ్యారు. భగీరథ ద్వారా అందుతున్న నీటిలో జలగలు, పురుగులపై గత మండల సర్వ సభ్య సమావేశం లో మిషన్ భగీరథ అధికారులు దృష్టికి తీసుకెళ్లిన ఏమి చేయలేని పరిస్థితి ఉందనే మాట ప్రజా ప్రతినిధులు నోట వచ్చినట్లు సమాచారం. దీంతో పేద ప్రజలు ఏమి చేయలేక దగ్గరలో బోరు మోటార్ నీటినే తాగుతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు మాత్రం మంచినీళ్ల పండగ సభలో చెప్పింది వట్టి మాటనేనని ప్రజలు అంటున్నారు.

బాజిరెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు



ఎమ్మెల్యేకు దసర శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-మోపాల్

రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను మంగళవారం మండల నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ దసరా అంటేనే మన శత్రువుని కూడా మిత్రునిగా చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. కులమత తారతమ్యాలు లేకుండా అందరూ కలిసి శుభాకాంక్షలు తెలియజేయడమని ఆయన తెలిపారు కార్యక్రమంలో మంచిప్ప సర్పంచ్ ఇందూరి సిద్ధార్థ, ఉప సర్పంచ్ జగదీష్, నవీన్, సాయిరాం, అజీమ్, మోపాల్ సర్పంచ్ క్యాతం రవి, డిసిసి బ్యాంక్ డైరెక్టర్ లింగం తదితరులు పాల్గొన్నారు

గునుగ పువ్వుకు భలే గిరాకీ

- కట్ట రూ.80



నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రంలో గురువారం జరగనున్న సద్దుల బతుకమ్మ సంబరాల సందర్భంగా గుణకపువ్వుకు డిమాండ్ ఏర్పడింది. ఒక కట్టకు 80 రూపాయలు. మరింత ఎక్కువైతే ఒక కట్టకు 150 రూపాయల చొప్పున విక్రయిస్తున్నారు.. ప్రస్తుతం గునుగ పువ్వు దొరకపోవడంతో.. అమ్మకందారులు సుదూర ప్రాంతాలకు వెళ్లి గుణగపువ్వును కోసుకొని తీసుకుని వచ్చి విక్రయిస్తున్నారు. బతుకమ్మ పండగకు తప్పనిసరిగా బతుకమ్మను పేర్చేందుకు గునుగు పువ్వు అవసరం. ఏది ఏమైనప్పటికీ గునుక పువ్వుకు భలే డిమాండ్ ఏర్పడింది. గురువారం ఎడపల్లి మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ పండగ జరగనుందని గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు తెలిపారు.

ఘనంగా విజయదశమి

- జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు
- దుర్గాదేవి విగ్రహాల నిమజ్జనం

నవతెలంగాణ-విలేకరులు

ఎడపల్లి: మండలంలో సోమవారం విజయదశమి (దసరా) వేడుకలను మండల వాసులు ఘనంగా జరుపుకున్నారు. ఎడపల్లి, మంగళ్ పహాడ్ కుర్నపల్లి, తానాకాలన్, పోచారం, ఎమ్మెస్సీ ఫారం, జైతాపూర్, ధర్మారం వడ్డేపల్లి ఆయా గ్రామాలలో దసరా వేడుకలను నిర్వహించారు. ద్విచక్ర, ట్రాక్టర్లు, కార్లు, ఇతరవాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం వేల గ్రామ ప్రజాప్రతినిధులతో పాటు పెద్దలు యువకులు, చిన్నారులు జమ్మి చెట్టు కు పూజలు చేసిన అనంతరం ఐదు రకాల ఆకులను తీసుకొని తమ ఇళ్లల్లోకి చేరుకున్నారు. అంతకుముందుగా గ్రామంలోని దేవాలయాల్లో జమ్మి ఆకులను వేస్తూ పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటికి వెళ్ళిన తర్వాత మహిళలు మగవారికి కాళ్లు కడిగి మంగళహారతులతో ఆశీర్వదించారు. అనంతరం ప్రజాప్రతినిధులు యువకులు ఒకరికి ఒకరు దసరా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామ విధి కమిటీ పెద్దలు యువకులు దసరా వేడుకల్లో పాల్గొన్నారు.

బాల్కొండ: మండలకేంద్రంలో సోమవారం దసరా పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూస సునీత జంబి చెట్టుకు పూజలు నిర్వహించి ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు ఒకరినొకరు అలయ్ బలయ్ చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ ఉత్సవాల్లో ఎంపీపీ లావణ్య-లింగాగౌడ్, ఉపసర్పంచ్ షేక్ వాహబ్, నాయకులు పుప్పాల విద్యా సాగర్, కన్న పొషెట్టి, మాజీ ఎంపీటీసీ సభ్యులు సెరియాల జగన్, పంచాయతీ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు పిప్పెరా అశోక్, ఉపాధ్యక్షుడు అర్కరి గంగాధర్, గ్రామ పెద్దలు ఈర్ల పోశెట్టి, గంజిగిరి సతీష్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని మనోరాబాద్ గ్రామంలో దసరా పండగ సందర్భంగా జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. జడ్పిటిసి పాటుకూరి తనూజ శ్రీనివాస్ రెడ్డి, ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రొడ్డ గంగాధర్, గ్రామ అభివృద్ధి కమిటీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బోధన్: విజయదశమి(దసరా) పండగ వేడుకలను సోమ, మంగళవారాల్లో బోధన్, సాలూర మండలాల్లో ప్రజలు పండగను ఘనంగా జరుపుకున్నారు. సోమవారం బోధన్ మండలంలో దసరా పండగ నిర్వహించారు. పట్టణంలోని రామ్‌లీల మైదానంలో రావణ ప్రతిమ దహనం చేపట్టారు. మంగళవారం సాలూర మండలంలో దసరా ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామాభివృద్ధికి వెచ్చించి నిధుల వివరాలను వెల్లడించారు. అనంతరం జమ్మి చెట్టు ఆకును బంగారంగా భావించి ఒకరికొకరు పెంచుకుంటూ అలయ్- బలాయ్ చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



బోధన్ మండలంలో..

రెంజల్: మండలంలో దసరా పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. డప్పు వాయిద్యాల మధ్య ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఒకరికొకరు జమ్మిఆకును ఇచ్చుకుంటూ ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్మూర్: పట్టణంలోని జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో సోమవారం విజయదశమి వేడుకలు జరుపుకున్నారు. ఎలక్ట్రానిక్ రావణ దహనం ప్రత్యేకతను సంతరించుకుంది. ప్రజలు కొత్త దుస్తులు ధరించి ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంతో పాటు మున్సిపల్ పరిధిలోని గ్రామాలలో సాయంత్రం పూట జంబి చెట్టుకు పూజలు నిర్వహించి ఒకరినొకరు జమ్మి పంచుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విజయ దశమి పండగ సందర్భంగా ఏ వస్తువు కొనుగోలు చేసిన సంవత్సరం మొత్తము శుభం లాభం కలుగుతాయని ప్రజల నమ్మకం.. దీంతో ప్రజలు వాహనాలను కొనుగోలు చేసి శుభ్రం చేసి యంత్ర పూజలు చేశారు. వివిధ వృత్తుల వారు పనిముట్లకు ఆయుధాలకు యంత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



జక్రాన్‌పల్లి: జమ్మిచెట్టుకు పూజలు చేస్తున్న జట్పీటీసీ దంపతులు



ఆర్మూర్‌లో..



రెంజల్:లో..

బాన్సువాడ అసెంబ్లీలో మహిళా ఓట్లే కీలకం

- ఓటర్లు 1,92,841
- పురుషుల కంటే మహిళలే అధికం
- 9 మండలాల పరిధిలో 258 పోలింగ్ బూత్‌లు
- ఓటర్ల నాడి పసిగట్టే పనిలో నాయకుల
- మహిళా సంఘాలపై నిఘా

నవతెలంగాణ-వర్ని

రాష్ట్రంలో ఎన్నికల వేడి పుంజుకుంటుంది. బాన్సువాడ నియోజకవర్గం కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలో 9 మండలాలు కలపి ఉంది. వర్ని చందూర్, మోస్రా, రుద్రూర్, కోటగిరి, కొత్తగా ఏర్పాటు అయిన పోతంగల్ నిజామాబాద్ ఉన్నాయి. మిగతా 3 మండలాలు కామారెడ్డి లో ఉన్నాయి.



నియోజకవర్గంలో మొత్తం 9 మండలాలకు 258 పోలింగ్ బూత్‌లు ఉన్నట్లు రెవిన్యూ అధికారులు చెబుతున్నారు.

అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 30న ఉనందున్న నియోజకవర్గంలో నాయకులు ఓటర్ల నాడిని పసిగట్టే పనిలో పడ్డారు. ఆయా పార్టీల మ్యానిఫెస్టోల్లో మహిళా ఓటర్లకు ఏమి హామీలు ఇచ్చారో ముందుగా తెలపడానికి మహిళా సంఘాలపై నాయకులు నిఘా వేసినట్లు వినికిడి. మహిళల ఓట్లు బాన్సువాడ నియోజకవర్గంలో కీలకంగా మారాయి.

నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 19,2841 మంది ఉండగా ఇందులో మహిళాఓటర్లు 100608 కాగా పురుషులు ఓటర్లు సంఖ్య 92,225. ఈ లెక్క ప్రకారం మహిళా ఓటర్లు పురుషుల కంటే 8383 మంది అధికంగా ఉన్నారు. ఈ ఏటా జరిగే అసెంబ్లీ ఎన్నికలు సవాల్ గా మారాయి. ప్రజల నాడి ఎటు ఉందో తెలియని స్థితి ఉందని రచ్చబండల వద్ద నాయకులు చర్చలు చేస్తున్నారు. ఎవరి గెలుపు కోసం వారు పట్టుదలతో ఉన్నారు. రాష్ట్రంలో బాన్సువాడ ఎన్నికలు మరింత వేడిగా జరిగే పరిస్థితి ఉంది. అందుకు ఓటర్లకు దగ్గరయ్యే పని చేస్తేనే గెలుపు ఖాయం అనే ధీమాతో ఆయా పార్టీ నాయకులు ఓటర్ల నాడిపై నిఘా పెట్టారు. చివరికి గెలుపు ఎవరిదో, ఓటర్లు ఎవరికి మొగ్గు చూపుతారో వేచి చూడాల్సిందే.

గొంతు నులిమి భార్యను చంపిన భర్త



మృతి చందిన రోజా

నవతెలంగాణ-నందిపేట్

గొంతు నులిమి కట్టుకున్న భార్యనే భర్త చంపేసిన ఘటన మండలంలోనికు ద్వాన్‌పూర్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..... పదమూడు సంవత్సల క్రితం నత్తి సాగర్ తో రోజాకు వివాహం అయింది. వీరికి సుశాంత్ (12), అశ్విత్ (3) పిల్లలు ఉన్నారు. పెళ్లయిన కొద్దిరోజుల నుండే నత్తిరోజను భర్త, అత్త మానసికంగా శారీరకంగా ఇబ్బంది పెట్టేవారు. తరచూ కోడలితో అత్త వాదించేదని అత్త పెద్దమ్మి ప్రోద్భలంతో భర్త సాగర్ ఆదివారం రాత్రి సుమారు ఒకటి రెండు గంటల ప్రాంతంలో నిద్రపోతున్న రోజా(35) పథకం ప్రకారం బగొంతు నులిమి చంపినట్లు ఎస్సై రాహుల్ తెలిపారు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు తల్లి కొడుకుల ఇద్దరిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



మృతి చెందిన అక్షయ్ ఫైల్

నవతెలంగాణ-బాల్కొండ

నిర్మల్ జిల్లా కడ్తాల్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. బాల్కొండ మండల కేంద్రానికి చెందిన వేముల అక్షయ్ (19) రోడ్డు ప్రమాదంలో అక్షయ్ తీవ్రంగా గాయపడటంతో హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మరణించాడు. అక్షయ్ మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

అనాధ శవాలకు అంత్యక్రియలు



ఆనాథ శవానికి అంత్యక్రియలు చేస్తున్న ఇందూర్ యువత స్వచ్ఛంద సేవా సంస్థ

నవతెలంగాణ-కంఠేశ్వర్

వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన రెండు అనాధ శవాలకు ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ 3వ ఠాణా పోలీస్ సిబ్బంది, 1వ ఠాణా పోలీస్ అనుమతితో మంగళవారం అంత్యక్రియలను నిర్వహించారు. దుబ్బ రోడ్డులోని సార్వజనిక్ శ్మశాన వాటికనందు సంప్రదాయ పద్ధతిలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, గౌరవ అధ్యక్షులు మద్ది గంగాధర్, ఈసి మెంబర్ కాసుల సాయితేజ, కార్యవర్గ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు భీంగల్‌లో మేరీ మిట్టి మేరీ దేశ్ ర్యాలీ

నవతెలంగాణ-భీంగల్

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మేరీ మిట్టి మేరీ దేశ్‌లో భాగంగా నేడు పట్టణ కేంద్రంలో కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నుండి బడా భీంగల్ చౌరస్తా వరకు ర్యాలీ చేపడుతున్నట్లు ఎంపీడీవో రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ర్యాలీ ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఎంపీడీవో తెలిపారు.

దుర్గామాతల శోభాయాత్ర

- గంగానదిలో నిమజ్జనం

నవతెలంగాణ-విలేకరులు

మంగళవారంతో దుర్గాదేవి శరన్ననవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. తొమ్మిది రోజులపాటు అమ్మవారికి మండపాలవద్ద స్వాములు, మహిళలు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మంగళవారం ట్రాక్టర్లను అలంకరించి దుర్గామాతలతో గ్రామాలలోని ప్రధాన వీధులలో శోభాయాత్ర కొనసాగించారు. అనంతరం నిమజ్జనం చేశారు. శోభాయాత్ర సందర్భంగా బాలికలు ఆటపాటలతో నృత్యాలు చేశారు.



రెంజల్ :వాహనానికి పూజ చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఎడపల్లి: మండలకేంద్రంలోని దాస్ హనుమాన్ మందిరం వద్ద ఏర్పాటుచేసిన దుర్గాదేవి ప్రతిమను ట్రాక్టర్‌లో అలంకరించారు. అక్కడ నుండి భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఊరేగింపు, శోభయాత్ర నిర్వహించారు. ఎడపల్లిలోని నయాబాధి ప్రాంతంలో రెండు దుర్గాదేవి విగ్రహాలను ప్రతిష్టించారు. వేరువేరుగా మండపాల నిర్వాహకులు, భక్తులు శోభాయాత్ర నిర్వహించారు. డీజే పాటలతో యువకులు చిన్నారులు మహిళలు నృత్యాలు చేశారు. శోభాయాత్ర సందర్భంగా భూపల్లి విక్రమ్ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. మంగల్‌పహాడ్, కుర్నాపల్లి, జానకంపేట, జైతాపూర్, తదితర గ్రామాల్లో దుర్గామాత శోభయాత్ర నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకుండా పోలీసులు తగు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ అభివృద్ధి కమిటీ పెద్దలు, గ్రామ యువకులు అమ్మవారి శోభా యాత్రలో పాల్గొన్నారు. శోభాయాత్ర అనంతరం బాసరలోని గంగానదిలో నిమజ్జనం చేశారు.

రెంజల్: మండలంలోని కందకుర్తి దుర్గామాత మండపంలో అమ్మవారిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి దర్శించుకున్నారు. ఆయన వెంట బిజెపి మండల అధ్యక్షులు గోపి కృష్ణ, ప్రధాన కార్యదర్శి సంఘం శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు మేక సంతోష్, కందకుర్తి ఉప సర్పంచ్ డి. యోగేష్, బిజెపి నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

రెంజల్: మండల కేంద్రంలో దుర్గామాత నిమజ్జనోత్సవం శోభాయాత్రను ఆలయ కమిటీ సభ్యులు క్రాంతి, అధ్యక్షులు ఎమ్మెస్ రమేష్ కుమార్, ఎంపీపీ రజిని కిషోర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి లు ప్రారంభించారు. గ్రామంలో పాడి పంటలు, ప్రజలందరూ ఆరోగ్యాలతో ఉండాలని వారు దేవి మాతను ప్రార్థించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సతీష్, రంజిత్ కుమార్, ఆర్మూర్ లడ్డు, యువత, అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్మూర్ : పట్టణంలోని జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో సోమవారం విజయదశమి వేడుకలు జరుపుకున్నారు. ఎలక్ట్రానిక్ రావణ దహనం ప్రత్యేకతను సంతరించుకుంది. ప్రజలు కొత్త దుస్తులు ధరించి ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంతో పాటు మున్సిపల్ పరిధిలోని గ్రామాలలో సాయంత్రం పూట జంబి చెట్టుకు పూజలు నిర్వహించి ఒకరినొకరు జమ్మి పంచుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విజయ దశమి పండగ సందర్భంగా ఏ వస్తువు కొనుగోలు చేసిన సంవత్సరం మొత్తము శుభం లాభం కలుగుతాయని ప్రజల నమ్మకం.. దీంతో ప్రజలు వాహనాలను కొనుగోలు చేసి శుభ్రం చేసి యంత్ర పూజలు చేశారు. వివిధ వృత్తుల వారు పనిముట్లకు ఆయుధాలకు యంత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఎడపల్లి: దాండియా ఆడుతున్న యువతులు

ప్రతి కార్యకర్త కాంగ్రెస్‌ను గెలిపించాలి

● తూము శరత్ రెడ్డిని కలిసిన నాయకులు

నవతెలంగాణ-రెంజల్

కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త తమ భుజస్కందాలపై వేసుకొని పార్టీని గెలిపించాలని తూము శరత్ రెడ్డి కార్యకర్తలను కోరారు. మంగళవారం మండలం నుంచి సుమారు50 మంది కాంగ్రెస్ నాయకులు బోధన్ పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసి పుష్ప గుచ్చంమంద చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నీతిన్, రాకేష్, కొల్ల శ్రీకాంత్, వీరన్న గుట్ట, సాటాపూర్ యువత తదితరులు పాల్గొన్నారు.


శరత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకూ తీసుకెళ్లాలి

● పార్టీ మండలాధ్యక్షులు పూర్ణానందం

నవతెలంగాణ-ఏర్గట్ల

బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పూర్ణానందం అధ్యక్షతన మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు పూర్ణానందం మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను మండలంలోని అన్ని గ్రామాల్లో గడపగడపకు తీసుకుని వెళ్ళాలని కోరారు. మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు కష్టపడి పనిచేయాలని, మంత్రి ప్రశాంత్ రెడ్డి గెలుపుకోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంపీపీ ఉపేంధర్ రెడ్డి, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, సర్పంచ్లు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పూర్ణానందం

అర్భన్‌లో పథకాలు కలిసివచ్చేనా?

● కమ్యూనికేషన్ గ్యాప్ ఎలాంటి ప్రభావం చూపనుంది?

● నిత్యం డివిజన్లలో ర్యాలీలకు ఏర్పాట్లు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ బీఆర్ఎస్ అభ్యర్థి ముందస్తు ఎన్నికల ప్రచార ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. నిజామాబాద్ నగర పరిధిలో ఉన్న కార్పొరేటర్ల పరిధిలోని డివిజన్లలో బ్యాండ్ మేళంతో సుమారు 200 మందితో ప్రతినిత్యం ర్యాలీని ఏర్పాటు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన లబ్దిదారులను ఎంపిక చేసుకొని వారి పేరు, ఫోన్ నెంబర్, వారి నివాస స్థలం పూర్తి సమాచారంతో, వారి దగ్గరకు వెళ్లి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన పెన్షన్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి లబ్ధి పొందిన వారి ఓటును ఉపయోగించే విధంగా ముందుకు సాగేలా నిర్ణయం తీసుకున్నారని బాహాటంగానే చెబుతున్నారు.

ఎవరైతే పెన్షన్ పొందుతున్నారో వారికి రాష్ట్ర ప్రభుత్వం అండ ఉండడంతోనే ఈ పెన్షన్ వర్తిస్తుందని, ఆ పెన్షన్ పథకం మీకు ఎంతో లబ్ధి చేకూరుస్తుందనే విధంగా వారిని మోటివేట్ (ప్రేరణ కలిగించే విధంగా) చేయడంతో పాటు, పేదలు అయినవారికి కుటుంబం పెద్దగా ఉంటూ రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అందించడం జరిగిందనే విషయాన్ని వారిలో బలంగా నాటుతున్నారు. అనారోగ్య సమస్యలు వచ్చిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి డబ్బులను కూడా చెల్లించి ఆరోగ్య సమస్యలకు పరిష్కార మార్గం ఎంచుకొని వైద్యం అందించడం జరుగుతుం దనే అంశాలను ప్రచార సాధకంగా వాడుకుంటూ ముందుకు సాగాలని నగర నాయకులు కార్యకర్తలు సమావేశంలో నిర్ణయించినట్టు తెలిసింది. ప్రచారం ముందుకు సాగాలని నగరంలోని డివిజన్ స్థాయి కార్యకర్తలకు, నాయకులకు ముందస్తు సూచనలు అందించారు. ఆ సూచనల మేరకు కార్యకర్తలు, నాయకులు పని చేయాలని టిఆర్ఎస్ అర్బన్ అభ్యర్థి ఆదేశించారని అనుకుంటున్నారు.

ఇప్పటివరకు టిఆర్ఎస్ కార్యకర్తలకు, నాయకులకు ఏమాత్రం సహాయ సహకారాలు అందించని నాయకుడు, ఇప్పుడు ఎన్నికల వచ్చిన సందర్భంగా సహాయం కోరగానే వారికి సహాయ సహకారాలు అందేనా అనేది వెయ్యి డాలర్ల ప్రశ్నగా మారిపోయింది, దానికి తోడు రాష్ట్ర నాయకులు మాటలే చెబుతున్నారు.. చేతుల్లో ఎటువంటి ఆచరణ లేదు.. అనే విషయం ప్రజల్లో నాటుకుపోవడంతో...



నాయకులకు, కార్యకర్తలతో అభ్యర్థికి ఉన్న కమ్యూనికేషన్ గ్యాప్ వంటివి ఉండటంతో, ఈ బలహీనతలను అభ్యర్థిని ముందుకు తీసుకుపోతాయా... అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇదంతా జరుగుతున్నప్పటికీ ప్రచార సాధకాలుగా వాడుకుంటున్న ఆసరా పెన్షన్, బీడీ పెన్షన్, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ అభ్యర్థికి కలిసివచ్చేనా అనే అంశాలు... ఎన్నికల ఫలితాలు వచ్చే వరకు వేచి చూడవలసిందే.

కష్టపడ్డ వారికి ప్రాధాన్యం


టిపిసిసి చైర్మన్ మదన్‌మోహన్‌ను కలిసిన మైనార్టీ నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్

కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి ప్రాధాన్యం దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర టిపిసిసి ఉపాధ్యక్షులు ఐటీ సెల్ చైర్మన్ మదన్‌మోహన్ తెలిపారు. మైనార్టీ నాయకులు మహమ్మద్ కాసిఫ్.. మంగళవారం మదన్‌మోహన్‌ను కలిసి మిఠాయి అందజేసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో పలు అంశాల గురించి చర్చించారు. కష్టపడ్డ వారికి కాంగ్రెస్ పార్టీ తగ్గిన ప్రాధాన్యత ఇస్తుందని, ముఖ్యంగా యువకులకు మొదటి ప్రాధాన్యతిస్తుందన్నారు. ఆయన వెంట లింగంపేట్ వార్డు సభ్యులు మంద ప్రసాద్, సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జ్ వాజిద్ తదితరులు ఉన్నారు.

శ్రీ కాలభైరవ స్వామికి సింధూర పూజలు


ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని ఇసన్నపల్లి (రామారెడ్డి)లో వెలిసిన శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో మంగళవారం సింధూర పూజలు నిర్వహించారు. ఆలయంలో భక్తుల తాకిడి అధికంగా కనిపించింది. ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సందర్శకులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ భక్తుల కోసం అని ఏర్పాట్లను చేసింది. కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభు, సురేందర్, నాగరాజు, ఇస్సాయిపేట భైరయ్య, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా చెరువులో పడి మృతి


చెరువులో సభ్యమైన మృతదేహం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

అనుమాదాస్పదంగా ఒకరు చెరువులో పడి ఒకరు మృతి చెందినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. మండలకేంద్రానికి చెందిన అల్లేపు నరసింహరాజు (32) కూలీ పనులు చేసుకుంటూ జీవించేవాడు. ఈనెల 22న కూలీ పనులు చేసుకుని ఇంటికి వచ్చాడు. అనంతరం తన బైక్ తీసుకుని గ్రామంలోకి వెళ్లి తిరిగి ఇంటికి రాకపోయే సరికి కుటుంబ సభ్యులు అతని ఆచూకి కోసం వెతికారు. దీంతో ఈనెల 23న అల్లపు లక్ష్మి ఇచ్చిన పిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. మంగళవారం అల్లపు నరసింహరాజు జక్రాన్‌పల్లి గ్రామ చెరువులో చనిపోయి కనిపించాడు. మృతదేహాన్ని పోస్ట్ మార్టంకు తరలించి అనుమానాస్పద మృతిగా దర్యాప్తు ప్రారంభించినట్టు పోలీసులు తెలిపారు.

మంత్రి తల్లి మంజులమ్మ ద్వాదశదినకర్మ

● చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన పలువురు

నవతెలంగాణ-కమ్మర్ పల్లి

రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తల్లి మంజులమ్మ ద్వాదశ దినకర్మ మంగళవారం వేల్పూర్ లోని మిని స్టేడియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యేలు హన్మంతు షిండే, బిగాల గణేష్ గుప్తా, జీవన్ రెడ్డి, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ బోయిన్ పల్లి వినోద్ కుమార్, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు, పలువురు కార్పొరేషన్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంజులమ్మ చిత్ర పటానికి వారు పుష్పాంజలి ఘటించారు. మంత్రి,కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ నలుమూలల నుండి వేలాది మంది ప్రజలు తరలివచ్చి మంత్రి వేముల కుటుంబానికి సంఘీభావం తెలిపారు. ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రడ్డి సైతం పాల్గొని మంత్రి కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

మంత్రి ప్రశాంత్‌రెడ్డిని పరామర్శించిన హరీష్ రావు

రోడ్డు భవనాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డిని సోమవారం రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు పరామర్శించారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి తల్లి మంజులమ్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. వేల్పూర్ లోని మంత్రి నివాసానికి విచ్చే సిన మంత్రి హరీష్ రావు పమర్శించారు. ఈ సంద ర్భంగా మంజులమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. మంత్రి ప్రశాంత్ రెడ్డిని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.


మంత్రిని పరామర్శిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్


చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ కవిత

కాంగ్రెస్ హామీలతో మోసపోవద్దు

● కర్నాటకలో అమలుకావట్లే : నాయకుల ఆరోపణ


సమావేశంలో మాట్లాడుతున్న పలువురు నాయకులు

నవతెలంగాణ-జుక్కల్

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో తెలంగాణ రాష్ట్రంలో ప్రచారం చేస్తుందని, గతంలో కర్నాటకలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని కర్నాటకకు చెందిన పలువురు నాయకులు ఆరోపించారు. సరిహద్దు గ్రామాలకు చెందిన పలువురు నాయకులు మంగళవారం జుక్కల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి, గృహజ్యోతి పథకంలో రెండు వందల యూనిట్ల ఉచిత కరెంట్, గృహలక్ష్మీ పథకంలో భాగంగా కుటుంబ పెద్దకు రెండు వేల రూపాయలు, పదికిలోల ఉచిత బియ్యం ఇస్తామని హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక అమలు చేయడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం తెలంగాణలో సైతం ఆరు గ్యారెంటీ అంటూ హామీలుఇచ్చిందని తెలిపారు. సమావేశంలో సరిహద్దు గ్రామం కరంజీ కి చెందిన రామ్ రెడ్డి , సురేష్ ఎక్లారా, విజయ్ కూమార్ చిక్లి గ్రామాల వాసులు, కర్నాటక రాష్ట్ర వాసులు కలై స్వామీ, మెయినొద్దిన్ కొళ్లుర్, బాలాజీ బొరాద్, చెరప్పా బీదర్, కృష్ణ బాదల్ గావ్ , బస్వరాజ్ బెళకొని , తదితరులు పాల్గొన్నారు.

దసరా వేడుకల్లో మండల కో ఆప్షన్ మెంబర్ బుల్లెట్ అక్బర్ ఖాన్


ఎమ్మెల్యేకు మిటాయి తినిపిస్తున్న కో ఆప్షన్ నెంబర్ బుల్లెట్ అర్బర్ ఖాన్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

కులమతాలకు అతీతంగా దసరా వేడుకల్లో మండల కోఆప్షన్ మెంబర్ బుల్లెట్ అక్బర్ ఖాన్ ఉత్సాహంగా పాల్గొని అందరికి శుభాకాంక్షలు తెలిపారు. హిందూ ముస్లిం భాయి భాయి అంటూ దసరా వేడుకల్లో దసరా వేడుకల్లో చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అలాయ్ బలాయ్ తీసుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. హిందువుల పెద్ద పండుగ అయిన దసరా వేడుకల్లో ప్రతి ఒక్కరిని పలకరిస్తూ దసరా శుభాకాంక్షలు తెలిపారు. హిందువులు, ముస్లింల పండుగలు ఒకటేనన్న విధంగా వ్యవహరిస్తూ గ్రామంలో అందరూ మనలను పొందుతున్నారు. గ్రామంలోని ప్రజాప్రతినిధులతో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో అన్ని కుల నాయకులతో క్రిస్టియన్లతో అన్ని పండుగల్లో పాల్గొంటూ అందరికీ దేవుడు ఒక్కడే అనే నినాదంతో ముందుకు సాగుతున్నారు.

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు జక్రాన్‌పల్లి మండల కో ఆప్షన్ మెంబర్ బులెట్ అక్బర్ ఖాన్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. నిజామాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో బాజిరెడ్డి గోవర్ధన్‌కు దసరా శు భాకాంక్షలు తెలియజేసి స్వీట్ తినిపించారు.

నేడు పిప్రిలో ప్రజా ఆశీర్వాద యాత్ర

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని పిప్రి గ్రామంలో నేడు పియూ సి చైర్మన్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి ప్రజా ఆశీర్వాద యాత్రయ ఉంటుందని సర్పంచ్ ఆశాపురం దేవి శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ సోమ హేమంత్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

లడ్డు వేలం పాట

● దక్కించుకున్న కింగ్స్ యూత్ క్లబ్

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపం వద్ద తొమ్మిది రోజులు అందుకున్న అమ్మవారి లడ్డు ప్రసాదం వేలంపాట మంగళవారం నిర్వహించారు. కింగ్స్ యూత్ సభ్యులు రూ.45 వేలకు లడ్డును దక్కించుకున్నారు. నిర్వాహకులు యంత్రాన్ని లడ్డును యూత్ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సాజిద్, పర్వేజ్, రజినీకాంత్, శ్రీకాంత్, బాలు-కృష్ణ, దుర్గాప్రసాద్, రితీష్ విజయ్, సాయి , రాజు, అనిరుద్, శరత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.


లడ్డును సొంతం చేసుకున్న కింగ్స్ యూత్ క్లబ్

దుబాయ్‌లో బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-సదాశివనగర్

బతుకమ్మ పండుగ ఊరు వాడ పల్లెలు పట్టణాలు దాటి ఖండాంతరాలు చేరింది. దుబాయ్‌లో గల్ఫ్ తెలంగాణ ఫోరం ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. దుబాయ్‌లో గల అల్ మాం జార్ టేబుల్ టెన్నిస్ అకాడమీలో సంబురాలు నిర్వహించారు. రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను భక్తి శ్రద్ధలతో గౌరమ్మను కొలుస్తూ బతుకమ్మ ఆట పాటలతో ఆడి, పాడి సందడి చేశారు. ఈ కార్యక్రమం లో గల్ఫ్ తెలంగాణా ఫోరమ్ మహిళా సభ్యులు ప్రత్యేకంగా ప్రదర్శించిన నృత్యాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. మ్యూజికల్ లైవ్ ఫోక్ సింగింగ్ పెరఫార్మెన్, డీజే చప్పుళ్లతో బతుకమ్మ ప్రాంగణం వేలాదిగా తరలివచ్చిన జనంతో కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో మై విలేజ్ షో గంగవ్వ టీమ్, ఇంకా తెలంగాణా నుండి నృత్య కళాకారులు, గాయకులు ప్రత్యేక అతిధులు గా వచ్చి అలరించారు. కార్యక్రమానికి యుఏఈలోని అన్ని ప్రాంతాలనుండి తెలంగాణ వాసులు సుమారు 8 వేల మంది వరకు విచ్చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఫోరమ్ అధ్యక్షులు ఆకుల సురేందర్, యూజువేందర్, వెంకటేష్, జెగన్, రాజేశ్వర్,సురేష్, సుఫియాన్ తదితరులు పాల్గొన్నారు.

వాషింగ్టన్‌లో బతుకమ్మ పండుగ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాషింగ్టన్ డిసి వర్జీనియా, ఆష్బర్న్ , బ్రాడ్రన్ హైస్కూల్‌లో బతుకమ్మ పండుగను రంగ రంగ వైభవంగా నిర్వహించారు. 20 సంవత్సరాలుగా వాషింగ్టన్ డిసి లో ఉంటున్న నిజామాబాద్ జిల్లా తొర్లికొండకు చెందిన బాస.సౌజన్య వంశీ, సునిత ఆర్మూర్, శైలజా నిజామాబాద్, సన్నిధి నిజామాబాద్, జ్యోతి చెరుకూరి బతుకమ్మ పండుగను నిర్వహిస్తున్నారు. భారతదేశ సం-స్కృతిని, తెలంగాణ ఆచార, సంప్రదాయ, వ్యవహారాలను పాటిస్తూ మన రాష్ట్ర ఖ్యాతిని చాటారు.


వాషింగ్టన్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

వైఎస్సార్ టీపీ టికెట్ అయ్యాల సంతోష్‌కు కేటాయించాలి


దరఖాస్తు పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-పిట్లం

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా జుక్కల్ నియోజకవర్గం వైయస్సార్ టిపి పార్టీ టికెట్‌ను ఏఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్‌కు కేటాయించాలని ఆయన అనుచరులు మంగళవారం రాష్ట్ర రాజధాని పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ప్రధాన పార్టీలు పాత అభ్యర్థులకు మాత్రమే టికెట్ ఇవ్వడం వల్ల జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధి చెందడం లేదని, వారు మాత్రం కోట్లకు పడగలెత్తారని వారు విమర్శించారు. ఇప్పటివరకు గెలుపొందిన ఎమ్మెల్యేలపై ప్రజలు విసుగు చెంది ఉన్నారని ఆవేదన వ్యక్తపరిచారు. నిజాయితీపరుడు నిస్వార్థంగా సేవ చేసే గుణం ఉన్న జుక్కల్ నియోజకవర్గ సుపరిచితుడు , విద్యావేత్త , సామాజిక కార్యకర్త అయినటువంటి అయ్యాల సంతోష్ కు వైఎస్ఆర్ టిపి పార్టీ టికెట్టు ఇస్తే అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి , జీవన్ గౌడ్ , మహమ్మద్ పాషా , పండరి తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-కమ్మర్ పల్లి

మండల కేంద్రంలోని 63వ నెంబరు జాతీయ రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ రాజశేఖర్ వివరాల ప్రకారం.. మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన డాకూరి చక్రవర్తి తన కొడుకుతో కలిసి తన బైక్ పై కమ్మర్ పల్లిలోని తన షాప్‌కి వెళ్తున్నాడు. అదే సమయంలో జామామస్జిద్ దగ్గర ఎదురుగా గ్రామానికి చెందిన కరిపే మారుతి అనే వ్యక్తి తన రాయల్ ఎన్ఫీల్డ్ బైక్‌తో అతి వేగంగా వచ్చి ఢీ కొట్టాడు. ఇద్దరు బైక్ మీద నుండి కింద పడగా ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఇరువురిని హాస్పిటల్‌కి తరలించారు. డాకూరి చక్రవర్తి సోదరుని కొడుకు సతీష్ ఫిర్యాదు ఇవ్వగా మారుతిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



సమాచార హక్కు చట్టం పేదవాడికి వజ్రాయుధం

నవతెలంగాణ-తాడ్వాయి

సమాచార హక్కు చట్టం పేదవాడికి వజ్రాయుధం వంటిదని సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎంఎ సలీం తెలిపారు. తాడ్వాయి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఆయన సోమవారం సమాచార హక్కు చట్టం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడు సమాచార హక్కు చట్టంతో అన్ని వివరాలు పొందవచ్చున్నారు. పోలీస్‌స్టేషన్‌లో సమాచార హక్కు చట్టం ద్వారా ఎఫ్ఐఆర్, చార్జ్ షీట్ లను పొందవచ్చని తెలిపారు. సంబంధిత అధికారి 30 రోజుల లో కోరిన సమాచారాన్ని అందించాలన్నారు. ఈ చట్టం పాలనలో జవాబుదారితనాన్ని పారదర్శకతను పెంపొందిస్తుందన్నారు. సెక్షన్ 61 ప్రకారం ప్రతి పౌరుడు ఏదైనా సమాచారాన్ని ప్రభుత్వ కార్యాలయాల నుంచి పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఇన్చార్జి ఎల్లయ్య సమాచార హక్కు చట్టం ప్రతినిధులు షేక్ అలీముద్దీన్, అబ్దుల్ లతీఫ్, రాజ్ కుమార్, కాలురామ్ భాటియా, అన్వర్ గౌరీ, బిక్షపతి , శ్రీనివాస్, రాజు, నవీన్ పాల్గొన్నారు

ఎన్నికల బరిలో నిలుస్తాం : టీడీపీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ తెలుగుదేశంపార్టీ ఖచ్చితంగా ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీలో ఉంటుందని పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యదా గౌడ్ అన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న ఫేక్ న్యూస్‌ని ఎవరు నమ్మవద్దని, తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తే తమ ఓటు బ్యాంకు చీలుతుందని భయపడి పలు పార్టీలు ఈ విషయంలో హైప్ క్రియేట్ చేస్తున్నాయని అన్నారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దని, పార్టీ పోటీలో ఉంటుందని తెలిపారు. చంద్రబాబు నాయుడు త్వరలోనే బయటకు వస్తారని, వచ్చే ఎలక్షన్లలో జగనాసుర దహనం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కోరారు. సమావేశంలో అర్బన్ ఇంచార్జ్ వినోద్ కుమార్, మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ షేక్ ఫిరోజ్, అర్బన్ సీనియర్ నాయకులు శంకర్ ముదిరాజ్, నాగేశ్వరరావు రాజు తదితరులు పాల్గొన్నారు.